రూ. 2 లక్షలతో పైపులైన్ పనులు

'నమస్తే తెలంగాణ' వార్త కథనానికి స్పందించిన అధికారులు

పెద్దేముల్, ఫిబ్రవరి 25 : మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో నీటి ఎద్దడి నెలకొన్న వార్తను సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురించి నందున, ఆ వార్త కథనానికి స్పం దించిన అధికారులు రెండు లక్షల రూపాయలతో నూతనంగా శివాలయం నుంచి గ్రామం వరకు పైపులైన్ పనులను ప్రారంభించారు. దీంతో ఆత్కూర్ గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారమవుతుందని గ్రామ కార్యదర్శి అర్చన తెలిపారు. నూతనంగా పైపులైన్ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.78వేలు అందజేత

పరిగి, ఫిబ్రవరి 25: పరిగి మండలం రాపోల్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు రూ.78వేలు అందజేశారు. కొద్ది రోజుల క్రితం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటుచేసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్ఐ సంతోష్‌కుమార్ సూచించారు. దీంతో స్పందించిన గ్రామస్తులు తమవంతుగా విరాళాలు అందజేశారు. ఈ మేరకు రూ. 78వేలు విరాళాల రూపంలో సేకరించిన డబ్బులను మంగళవారం పరిగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి మాజీ సర్పంచ్ జంగయ్య, నాయకులు నాగవర్ధన్, వెంకటేశ్ అందజేశారు.

'ఉపాధి హామీ' కింద సీసీరోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని పటేల్‌చెరువుతండా గ్రామ పంచాయతీలో కిచ్చన్న కుంటతండాలో ఉపాధిహామీ పథకం కింద రూ ఐదు లక్షల నిధులతో ఏర్పాటు చేసే సీసీ రోడ్డు పనులను కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శివరాం నాయక్, చంద్రభూపాల్‌రావు, విఠల్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: చౌడాపూర్ మండలం మందిపల్‌లో విద్యుత్ కాంతులతో మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఓంకారేశ్వర స్వామి దేవాలయం

వడివడిగా ఆధునీకరణ పనులు

రూ.24 కోట్లతో రైల్వేస్టేషన్‌కు కొత్త హంగులు

తాండూరు, ఫిబ్రవరి25: అమృత్ భారత్‌లో భాగంగా తాండూరు రైల్వేస్టేషన్ మరో ఆరు నెలల్లో రూ.24 కోట్లతో కొత్త హంగులు సమకూరనున్నాయని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అన్నారు. మంగళవారం భద్రతా తనిఖీల్లో భాగంగా తాండూరు రైల్వేస్టేషన్‌ను సందర్శించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్ అభివృద్ధి, ఆధునీకరణ పనులలో భాగంగా వేటింగ్ హాల్, ప్లాట్ ఫాం,ఎస్కలేటర్, లిఫ్ట్‌లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఆధునీరకణ పనులు శరవేగంగా జరు గుతున్నాయన్నారు. ఆరు నెలల్లో పనులను పూర్తిచేయనున్నా మన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించే దిశగా పూర్తి స్థాయి చర్యలను తీసుకుంటున్నామన్నారు. మరి కొన్ని రైళ్ల సర్వీసులను తాండూరు వరకు పొడగించాలని మార్వాడీ యువమంచ్ నాయకులు జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు విన్నవించారు.

భద్రతా తనిఖీల్లో భాగంగా తాండూరు రైల్వేస్టేషన్‌ను సందర్శిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

రూ.30వేలు జరిమానా..

పరిగి, ఫిబ్రవరి 25: అటవీ ప్రాంతంలో జేసీబీతో మట్టిని తవ్వుతుండగా పట్టుకొని జేసీబీని సీజ్ చేసిన అధికారులు అటవీ చట్టం ప్రకారం రూ.30వేలు జరిమానా విధించారు. గత శుక్రవారం రాత్రి నజీరాబాద్‌తండా అటవీ ప్రాంతంలో మట్టి తవ్వుతుండగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. అక్రమంగా మట్టిని తవ్వి నందుకు రూ.30వేలు జరిమానా విధించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రతిమ తెలిపారు. అటవీ ప్రాంతంలో మట్టి తవ్వ కాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.

పేదలకు పంపిణీ చేయాలి

ధారూరు, ఫిబ్రవరి 25: పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం మండల జిల్లా కార్యదర్శి ఆర్.మైపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, లాలయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

మర్పల్లి కళాశాలలో విద్యార్థులతో అధ్యాపకులు

మర్పల్లి, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు పండరీనాథ్, ముసకాన్, వీరేశం, కార్తిక, రఘు వీరదాస్, భాస్కర్, వెంకటేశ్, పెంటయ్య, జమిల్, సిబ్బంది వెంకటేశ్, చంద్రయ్య పాల్గొన్నారు..

డిమాండ్‌కు తగ్గట్లు ఉపాధి పనులు కల్పించాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్

తాండూరు రూరల్, ఫిబ్రవరి 25 : గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద డిమాండ్‌కు తగ్గట్లు పనులు కల్పించాలని డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్స్‌తో ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు ముందుకు వస్తే గోట్‌ఫాం, పౌల్ట్రీ ఫాం వంటి నిర్మాణాల మంజూరు పై శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా ఇప్పటికే గ్రామాల్లో గుర్తించిన పనులపై ఉపాధి కూలీలకు పనులు కల్పించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. పని కావాలని వస్తే ఖచ్చితంగా కూలీలకు పనులు కల్పించాలని వివరించారు. ఆయా మండలాల వారీగా నర్సరీల పెంపకం పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం

యాలాల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని రాస్నం గ్రామంలో మంగళవారం శివపార్వతుల కల్యాణం కన్నుల పండుగగా సాగింది. శివభక్తుల కోలాహలం, ఓంకార నాదం, ఓం నమశ్శివాయ నామ స్మరణలతో గ్రామ పుర వీధులు మార్మోగాయి. కార్యక్రమంలో గురుస్వామి, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితకు కుటుంబాలకు ఆర్థిక చేయూత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన వల్లపుదాసు భారతమ్మ, కంబాలపల్లి మమత, బక్క యాదమ్మ, కడ్తాల్ గ్రామానికి చెందిన మంకీ మైసమ్మ వివిధ కారాణాలతో మరణించారు. మంగళవారం డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి, ఉప్పల-గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, ఎల్లాగౌడ్, నాయకులు రామచంద్రయ్య, నర్సింహ, లాయక్‌అలీ, వెంకటేశ్, కృష్ణ, మహేశ్, సురేశ్, అంజి, శ్రీకాంత్, వేణు, జంగయ్య, సోమయ్య, శ్రీనివాస్, బ్రహ్మాచారి, రమేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

కేశంపేట మండలంలో..

కేశంపేట, ఫిబ్రవరి 25: కేశంపేట మండల కేంద్రానికి చెందిన చాకలి అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి రూ.5వేలు, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రమణగౌడ్ రూ.5వేలు, తలసాని పవన్‌కుమార్‌రెడ్డి రూ.3వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. వారి వెంట అనసూయమ్మ, ఆంజనేయులు, రాములు, నారాయణ, రాములు, యాదయ్య, గణేశ్, వెంకటేశ్, చందు, శంకర్ పాల్గొన్నారు.

పండ్లకు భలే గిరాకీ

పరిగి, ఫిబ్రవరి 25: మహాశివరాత్రి సందర్భంగా పరిగి పట్టణంలో పెద్ద ఎత్తున పండ్ల దుకాణాలు వెలిశాయి. బుధవారం మహాశివరాత్రి ఉండడంతో మంగళవారం ఉదయం వరకు పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి పెద్ద సంఖ్యలో పండ్ల దుకాణాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి రోజు ఉపవాస దీక్ష చేపట్టే భక్తులు సాయంత్రం సమయంలో శివాలయానికి వెళ్లి పూజలు నిర్వహించిన తర్వాత నైవేద్యంగా సమర్పించిన పండ్లను స్వీకరిస్తారు. దీంతో పండ్లకు భలే గిరాకీ ఉంటుంది. పదుల సంఖ్యలో వెలసిన పండ్ల దుకాణాలలో యాపిల్స్, అరటిపండ్లు, తర్బూజ, ఖర్బూజ, గ్రేప్స్, దానిమ్మ, సంత్రాలు, ఖర్జూరం పండ్లు విక్రయించారు. పరిగితోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు పండ్లను కొనుగోలు చేయడంతో పండ్లకు భలే గిరాకీ ఏర్పడింది.

ఆలయ నిర్మాణానికి విరాళం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 25: శంకర్‌పల్లిలో నిర్మిస్తున్న వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి మండల పరిధిలోని చందిప్ప గ్రామానికి చెందిన ఇంద్రసేనారెడ్డి తన వంతు సహకారంగా మంగళవారం రూ.30 వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, గుండా శేఖర్, నాయకులు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

బీఆర్ఎస్ కార్యకర్త కూకుట్ల శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్, ఆనంద్, లక్ష్మీనర్సింహారెడ్డి, రామకృష్ణ.

కడ్తాల్, ఫిబ్రవరి 25: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కూకుట్ల శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు శ్రీనును మంగళవారం మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా విద్యుత్ షాక్‌కు గురైన బోసు రాఘవేందర్‌కు రూ.5 వేలు అందజేశారు. అనంతరం కడ్తాల్ గ్రామంలో మృతి చెందిన మంకి మైసమ్మ, తట్టేపల్లి కిష్టమ్మ కుటుంబాలను పరామర్శించి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ రూ.10 వేలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.10 వేలు, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు అందజేశారు. వీరి వెంట మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు హెచ్ఆర్.మహేశ్, సీహెచ్.మహేశ్, వెంకటేశ్, అంజి, శ్రీకాంత్, సురేశ్, రాజా ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jatravath Shanthi D/o Lingya Naik W/o Jadwath Vasram, aged 37 years, Occ: House hold R/o H.no.3-185, Kothakuntathanda, Nawabpet Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షం లో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of open plot No.117, admeasuring 166.6 Sq.yards (139.41 Sq.mts) in Sy.no.449/Vu, I, Ee, Rrum Ru, Ee, 461/Vu, I, 462/Vu, Vu, Ee, Rru, E, Vu, 462/A, 463/P, 461/Vu, Ee, 461/Rru, Vu, named as Northeast Fly City, situated within the limits of Near Siddulagutta temple and Moghul Garden, Shamshabad Village, Ranga Reddy Dist. **bounded by: East:** Plot No.96, **West:** 30 ft. Road, **North:** Plot No.116, **South:** Plot No.118.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

హయత్‌నగర్ ఠాణా తనిఖీ చేసిన సీపీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు పోలీసుల నుంచి అందుతున్న సేవలను స్వయంగా తెసుకోవడంలో భాగంగా మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో రికార్డులను, రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్‌కు సంబంధించిన విభాగాలను పనితీరు, సీసీటీవీల నిర్వాహణను సమీక్షించారు. శాంతి భద్రతలు, మహిళ భద్రతకు తీసుకుంటున్న చర్యలను స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

విగ్రహాల ఏర్పాటుపై ఉద్రిక్తత..

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం

మంచాల, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా గిరిజన సంఘం నాయకులు ఆయన విగ్రహాన్ని గ్రంథాలయ భవన నిర్మాణ స్థలంలో ఏర్పాటు చేశారు. మంగళవారం గౌడ సంఘం నాయకులు ప్రభుత్వ బస్తీ దావఖానలో సర్ధార్‌పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొన్నది. లోయపల్లి గ్రామంలో రూ. 10లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మిస్తుంటే అందులో సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ బస్తీ దవాఖాన భవనంలో గౌడ సంఘం నాయకులు సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసిన విషయం అధికారులకు, పోలీసులకు తెలియడంతో వెంటనే ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, మంచాల సీఐ మధు, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు గ్రామానికి చేరుకొని గిరిజన సంఘం, గౌడ్ సంఘం నాయకులతో మాట్లాడి ప్రభుత్వం నిర్మిస్తున్న భవనాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను వెంటనే తొలగించాలని పోలీసులు, అధికారులు వారికి చెప్పారు. వారు విగ్రహాలను తొలగించేందుకు ససేమిరా అనడంతో వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వారి విగ్రహాలను తొలగించారు. దీంతో కొద్ది సేపు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. అయినా కూడా పోలీసులు వారికి నచ్చచెప్పి అక్కడినుంచి పంపించారు.

మహారాజశ్రీ గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
ఓ.ఎస్.నెం.187/2023

ఇరు పార్టీలు:
శ్రీమతి ఎదిరె నాగమ్మ ...వాది
మరియు
సింగపోగు వెంకటయ్య @ చిన్న వెంకటయ్య మరియు ఇతరులు ..ప్రతివాదులు

నోటీసు

1. శ్రీమతి సింగపోగు బాలమ్మ భర్త కీ.శే. నర్సయ్య వయస్సు: 50 సం.లు, వృత్తి: వ్యవసాయము, నివాసము: ఇంటి నెం. 1-18, తిరుమలగిరి గ్రామము, బాలానగర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా.
2. మహమ్మద్ షాఫుద్దిన్ తండ్రి మొహమ్మద్ సామియుద్దిన్, వయస్సు: 54 సం.లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెం.8-1-364/1, జంకీనగర్ కాలనీ, కోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్.
3. శ్రీమతి మామిడి శ్రీవాణి భర్త ఎం. బాల్ రెడ్డి, వయస్సు: 40 సం.లు, వృత్తి: గృహిణి, నివాసము:ఇంటి నెం.1-59, పెంజర్ల గ్రామము, కొత్తూర్ మండలము, రంగారెడ్డి జిల్లా.

ఇందు మూలముగా పై పేర్కొన్న మీకు అనగా దావాలో ప్రతివాదులైన నెం.3వ, 6వ మరియు 7వ అయిన మీకు తెలియజేయడం ఏమనగా, వాదియైన శ్రీమతి ఎదిరె నాగమ్మ భర్త కీ.శే. చెన్నయ్య గారు మీపైన సూట్ ఫర్ పార్టిషన్ మరియు సెపరేట్ పొషెషన్ (భాగ పరిష్కార దావా) మరియు ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకై మీపై మరియు ఇతరులపై ఒక సివిల్ దావా గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు జడ్చర్లలో వేయబడినది. అట్టి దావాలో మీరు 3వ, 6వ మరియు 7వ ప్రతివాదులుగా చూపబడినారు. మరియు మీకు చాలాసార్లు గౌరవనీయ కోర్టు వారి ద్వారా సమన్ల/ నోటీసులు పంపించడం జరిగినది. కాని మీరు నోటీసులు/సమన్లు తీసుకోకుండా వుండి వున్నందున ఈ పత్రికా ప్రకటన నోటీసు/ సమన్ల ద్వారా మీకు తెలియజేయుచున్నది యేమనగా, మీ యొక్క హాజరు కొరకు గౌరవనీయ కోర్టు వారు పై దావాను తేది: 03-03-2025 నాడు వాయిదా వేయడం జరిగినది. కావున మీరుఎక్కడ వున్నా గాని తేది: 03-03-2025 రోజున అనగా సోమవారం రోజున ఉదయం 10:30 గం.లకు పైన పేర్కొన్న గౌరవనీయ కోర్టు జడ్చర్ల గారి ముందు మీరు కాని లేక మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరని తెలియజేయడమైనది. లేని యెడల మీ యొక్క ఆబ్సెన్స్ పైన పేర్కొన్న సివిల్ దావా గౌరవనీయ కోర్టువారు విచారణ ప్రకారం తగు విధంగా ఉత్తర్వులు జారీ చేయగలరు. అందుకు మీరు తగు విధంగా బాధ్యులగుదురు. కావున ఈ ప్రకటన నోటీసు ద్వారా తెలియజేయనైనది.

(జడ్జి ప్రకటన నోటీసు గౌరవనీయ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది).
తేది: 26-02-2025

వార్ల సర్వీసులు, B.A. LLB, **వార్ల పాండు కుమార్**
న్యాయవాదులు, ఇంటి నెం.7-95/3,
బాలాజీ నగర్, జడ్చర్ల. Cell :9948862057,

ఉద్యోగాలిప్పిస్తామంటూ మోసం..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25(నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా పలు కంపెనీలతో పాటు దుబాయ్‌లో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసగిస్తున్న కేటుగాడిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్ కుమార్ అలియాస్ రోహన్ అనే వ్యక్తి ఢిల్లీలో కాల్‌సెంటర్ రన్ చేస్తూ నిరుద్యోగులకు ఆన్‌లైన్‌లో గాలం వేస్తూ డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నాడని, అతనిపై దేశవ్యాప్తంగా ఐదు కేసులు ఉన్నాయని సైబర్‌క్రైమ్ పోలీసులు చెప్పా రు. అంబర్‌పేటకు చెందిన బాధితుడు జాబ్ కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తుండగా ఓ వెబ్‌సైట్ కనిపించింది. అందులో రిజిస్టర్ చేసుకున్న బాధితుడికి ఓ కంపెనీలో హైదరాబాద్ బ్రాంచ్‌లో జాబ్ ఆఫర్ చేస్తున్నట్లు ఒక కాల్ వచ్చింది. నియామక ప్రక్రియ కోసం కొంత డబ్బు కట్టాలంటూ ఆగంతకుడు చెప్పినట్లుగా బాధితుడు పలు బ్యాంక్ అకౌంట్లకు రూ.15,88, 347 పంపించాడు. ఆ తర్వాత మరికొన్ని డబ్బులు కావాలంటూ అడగడంతో తాను మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు నేతృత్వంలో ఎస్ మహిపాల్, హెడ్‌కానిస్టేబుళ్లు మహేశ్వర్‌రెడ్డి, అబ్దుల్ కరీమ్, కానిస్టేబుళ్లు సంపత్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఫరూక్‌ల బృందం నిందితుడిని పట్టుకున్నారు.

డిగ్రీ విద్యార్థినితో అసభ్య ప్రవర్తన

కళాశాల సిబ్బందిని చితకబాదిన కుటుంబ సభ్యులు

ఉప్పర్ పల్లి వీఎమ్ఎస్ డిగ్రీ కళాశాలలో ఘటన

బండ్లగూడ ఫిబ్రవరి 25 : డిగ్రీ కాలేజీ విద్యార్థినితో కళాశాల సిబ్బంది ఒకరు అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. ఒక్కసారిగా ఆగ్రహావేశాలకు గురైన బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు నిందితుడిని చితకబాదారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పరపల్లిలోని పిల్లర్ నెంబర్ 178 సమీపంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు ఎదురుగా విఎంఎస్ డిగ్రీ కళాశాల ఉంది. ఇందులో సుధీర్ అనే వ్యక్తి సూపర్ వైజర్‌గా పని చేస్తున్నాడు. అయితే డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థినితో సుధీర్ కొంతకాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో సదరు యువతి తన కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపింది. మంగళవారం ఉదయం బాధితురాలి కుటుంబ సభ్యులు వి ఎం ఎస్ కళాశాలకు వచ్చి కాలేజీలో ఉన్న సుధీర్‌ను చితకబాదారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన కళాశాలలో సంస్కారం మరిచి అసభ్యంగా ప్రవర్తిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విఎంఎస్ కళాశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కళాశాల యాజమాన్యంపై బాధితురాలి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతరం విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించిన సుధీర్‌ను పోలీసులకు అప్పగించారు.

స్నేహితుడి కుమార్తెపై అఘాయిత్యం

వెంగళరావునగర్ , ఫిబ్రవరి 25 : మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే యువతికి వనపర్తికి చెందిన వ్యక్తితో 2010లో వివాహమైంది. భర్తతో కలిసి వనపర్తిలో కాపురం చేయసాగారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె (12) ఏడో తరగతి చదువుతున్నది. బాలిక తండ్రి స్నేహితుడైన ప్రశాంత్ (30) తరచూ వనపర్తిలో వీరి ఇంటికి వచ్చిపోతూ ఉండేవాడు. ఈ క్రమంలో గత ఏడాది జూన్ నెలలో ఎప్పటిలాగే ఇంటికి వచ్చిన ప్రశాంత్ బాలికను వివస్త్రను చేసి అసభ్యకర చేష్టలకు పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బాలికను బెదిరించేవాడు. దీంతో భయపడిపోయిన ఆ బాలిక ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. కాగా కుమార్తె ప్రవర్తనలో మార్పును గమనించిన తల్లి ఆరా తీసి అసలు విషయం కనుక్కుని తల్లడిల్లిపోయింది. చివరికి బాలిక తల్లి వనపర్తి నుంచి ఇటీవల పుట్టినిల్లైన రహ్మత్‌నగర్ కు వచ్చి.. ఈ విషయంపై మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.